RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | బుధవారం 3-6-2026 | సంచిక: 13 | సంఖ్య: 247 | పేజీలు: 4 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి




## నాకు ఆంధ్రాలోనే దిక్కు లేదు..
# తెలంగాణలో సీఎం అవుతానా?




- తెలంగాణ ఎన్నికల బరిలో జనసేన నిలబడుతుంది
- 2029 ఎన్నికల్లో బీజేపీ మాతో కలిసివస్తుందో లేదో తెలియదు
- కొండగట్టు అంజన్నకు రూ.30 కోట్లు ఇచ్చా
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

బంజారాహిల్స్: 'నాకు ఆంధ్రాలోనే దిక్కు లేదు.. తెలంగాణలో ముఖ్యమంత్రి అవుతానా?'అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. 'ఇది భారతదేశం అనుకున్నారా? పాకిస్తాన్, పాలస్తీనా అనుకున్నారా?.. నన్ను బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ. జనసేన ప్రయాణం తెలంగాణలోనే మొదలైంది. ఇక్కడ కూడా జనసేన ఉంటుంది'అని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల


2లో

# తెలంగాణ మా అయ్యా జాగిరే..

- పవన్ కళ్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్
- పవన్ వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్
- 'తెలంగాణ మా అయ్యా జాగిరే' అంటూ ఘాటు కౌంటర్
- గద్దర్‌పై వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- 'పెయిడ్ ఆర్టిస్ట్' అంటూ జనసేన అధినేతపై విమర్శలు



తాము ఏ అహంకారానికి వ్యతిరేకంగానైతే ఉద్యమ కాలంలో పోరాడామో, ఇప్పుడు అదే అహంకారపూరితమైన భాషను కొందరు మాట్లాడుతున్నారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన




## నేడే డీకే ప్రమాణ స్వీకారం

- ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌తో డీకే శివకుమార్
- దాదాపు 14 మంది మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం
- హాజరుకానున్న ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, సూర్జేవాలా

## ఈ నెలలోనే టీజీపీఎస్సీ
# నోటిఫికేషన్

- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- యాసంగి ధాన్యం సేకరణలో రాష్ట్ర వాటా 60% కావడం గర్వకారణం
- త్వరలో వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటు పనులు
- సెప్టెంబర్ 17 నాటికి మిగతా 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి
- త్వరలో ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న సీఎం
- పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకం ఆవిష్కరణ



2లో



హైదరాబాద్: 'తెలంగాణ భూమి నైసర్గిక స్వరూపం అన్ని రకాల పంటలు పండించడానికి అనుకూల క్షేత్రం. రైతులు కొన్ని పంటలకే పరిమితం కాకుండా అన్ని రకాల పంటలు, కూరగాయలు, పండ్లు పండించి తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలి..'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలోనే కాదు.. ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన స్వప్నమని చెప్పారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. '2025--26లో 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. రెండున్నరేళ్లలో ధాన్యం కొనుగోళ్లకు రూ.82,840 కోట్లు ఖర్చు చేశాం. యాసంగిలో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.11,903 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. దేశంలో యాసంగిలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60% కావడం గర్వకారణం. యాసంగిలో 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 4 లక్షల ఎకరాల్లో జొన్న సాగుతో రైతులు



## నేను లేకుంటే నువ్వు జైల్లోనే..

వాషింగ్టన్ డీసీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానిపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. లెబనాన్‌లోని హెజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తుండడంతో ఫోన్లో ఆయనను తీవ్ర పదజాలంతో "అసలు నువ్వు ఏం చేస్తున్నావ్" హెచ్చరించినట్లు ఆక్సియోస్ కథనం ప్రచురించింది. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒక ప్రాథమిక శాంతి ఒప్పందం కుదిరే దశకు వచ్చింది. అయితే, ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు పెంచడంతో.. "ఇజ్రాయెల్ దాడులు ఆపకపోతే అమెరికాతో చర్చలు నిలిపివేస్తాం" అని ఇరాన్ హెచ్చరించింది. దీంతో ట్రంప్ నెతన్యాహూతో మాట్లాడి కాల్పులు విరమించాలని కోరారు. అయితే దీనికి తొలుత అంగీకరించిన ఇజ్రాయెల్ తిరిగి లెబనాన్‌పై కాల్పులు జరపింది. దీంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, నెతన్యాహూకు ఫోన్ చేసి తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డట్లు సమాచారం. అమెరికా అధికారుల సమాచారం ప్రకారం.. ట్రంప్ చాలా కోపంగా నెతన్యాహును



## అమరావతిపై జగన్ వైఖరి బాధ్యతారాహిత్యం

- వైసీపీ ప్రభుత్వం అమరావతిని అల్లకల్లోలం చేసిందన్న రాంప్రసాద్ రెడ్డి
- అమరావతి రైతుల కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారని మండిపాటు
- అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్య

2లో




## దేశమంతా వదిలించుకున్న కాంగ్రెస్ దరిద్రం తెలంగాణకు వచ్చింది

- తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న కేటీఆర్
- తెలంగాణ ఆత్మను కాపాడుకోవాల్సిన సమయమొచ్చింది
- తెలంగాణ తల్లి కిరీటాన్ని, వడ్డాణాన్ని కాంగ్రెస్ దొంగిలించుకుపోతోంది
- రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి నెట్టింది
- కాంగ్రెస్ పాలనలో మోసపోని వర్గం అంటూ ఏదీ లేదు
- ఆవిర్భావ దినోత్సవంలో కేటీఆర్ ఫైర్

## 2027 గోదావరి పుష్కరాలు
# చరిత్రలో నిలిచిపోవాలి

- 2027 గోదావరి పుష్కరాలను అట్టహాసంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
- ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు అఖండ గోదావరి కారిడార్ అభివృద్ధికి సూచన
- ఆరు జిల్లాల్లో 525 ఘాట్లు, 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- జూన్ 24 కల్లా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశం



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక

2లో




## చంద్రబాబు ప్రభుత్వం మమ్మల్ని వేధిస్తోంది

- పచ్చని పంటలను పండే పొలాలను లాక్కుంటోంది
- మా ప్రమేయం లేకుండా దుర్మార్గంగా ప్లాట్లు వేస్తోంది
- లే అవుట్లు వేసి రిజిస్ట్రేషన్లూ చేస్తోంది
- పొలాలన్నింటినీ చెరువుల్లా తవ్వేస్తోంది
- చంద్రబాబు, లోకేశ్ మా గోడు వినిపించుకోలేదు
- న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు

2లో

# 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. ుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.

# నేడే డీకే ప్రమాణ స్వీకారం

బెంగళూరు: డీకే శివకుమార్ బుధవారం కర్ణాటక సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. లోక్‌భవన్‌లో సాయంత్రం 4.05 గంటలకు నిరాడంబరంగా ఈ కార్యక్రమం జరగనుంది. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. డీకే శివకుమార్‌తోపాటు మరి కొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకా రం చేయనున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు సిద్ధరామయ్య రాజీనామా చేసిన తర్వాత గత నెల 30న డీకే శివకుమార్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ప్రమాణ స్వీకారానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణదీప్‌సింగ్ సూర్జేవాలా హాజరయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్, 'ఇండియా' కూటమి పాలి త రాష్ట్రాల సీఎంలు, కీలక నేతలను కూడా ఆహ్వ?వనించారు. డీకే శివకుమార్, సిద్ధరామయ్య మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలతో సమావేశమయ్యారు. కేబినెట్ కూర్పుపై వారు విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో వారిద్దరూ భేటీ అయ్యారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, రణదీప్‌సింగ్ సూర్జేవాలా కూడా పాల్గొన్నారు. తర్వాత వేణుగోపాల్, సూర్జేవాలాను సిద్ధరామయ్య, శివకుమార్ ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఎవరెవరికి మంత్రి పదవులు కట్టబెట్టాలన్న దానిపై వారు ఒక నిర్ణయానికి వచ్?చినట్లు తెలుస్తోంది.

# దేశమంతా వదిలించుకున్న కాంగ్రెస్ దరిద్రం తెలంగాణకు వచ్చింది

హైదరాబాద్: 'మన పోరాటం అధికారం కోసం కాదు.. తెలంగాణ కోసం. కష్టపడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవడం కోసం.. తెలంగాణ తల్లి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడం కోసం. తెలంగాణ ఇవాళ ముష్కరుల పాలవుతోంది. తెలంగాణ తల్లి కిరీటాన్ని, వడ్డాణాన్ని కాంగ్రెస్ దొంగిలించుకు పోతోంది. అందుకే మరోసారి ప్రజా పోరాటానికి సిద్ధం కావాలి..'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయన.. పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 'గత ప్రభుత్వం పైనా, కేసీఆర్ పైనా చిల్లర ప్రచారాలు చేశారు. అబద్ధాలతో కూడిన విష ప్రచారాలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 420 హామీలతో ప్రజలను మోసం చేసింది. దేశమంతా వదిలించుకున్న కాంగ్రెస్ దరిద్రం తెలంగాణకు వచ్చింది. అడ్డదారిలో అధికారంలోకి వచ్?చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి నెట్టింది. సంతోషంగా సాగిన తెలంగాణ వ్యవసాయం ఈ రోజు సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుబంధు లేదు.. ఎరువులు ఇచ్చేవాళ్లు లేరు.. పండించిన పంట రెండు నెలలైనా కొనేవాళ్లు లేరు. ప్రభుత్వం కాళ్లు పట్టుకున్నా కనికరం లేదు. నాలుగు సార్లు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశారు. 70 లక్షల మంది రైతన్నలు బాధతో, ఆవేదనతో రేవంత్‌రెడ్డిని తిడుతున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోంది. కేసీఆర్‌ను బద్నామ్ చేయాలనే పగతో ప్రాజెక్టులపై దాడి చేస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాలను తెలంగాణ హక్కులుగా కాపాడాల్సింది పోయి గురువు గారికి సంతర్పణ చేసే పరిస్థితి తీసుకొచ్చారు..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# అమరావతిపై జగన్ వైఖరి బాధ్యతారాహిత్యం

రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ అనుసరిస్తున్న వైఖరిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన.. అమరావతి గురించి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యమైనవని మండిపడ్డారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టి, రాజధాని నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి.. ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఎండగట్టారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసి, వేలాది కుటుంబాలను గత వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా, ఇప్పుడు అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజధాని అభివృద్ధిని అడ్డుకున్న వారే అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ, నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా, రాష్ట్ర గౌరవ ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వేగంగా అడుగులు వేస్తున్నాయని స్పష్టం చేశారు. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం కొనసాగుతుందని, దీనిపై జగన్ రాజకీయాలు చేయడం మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

# చంద్రబాబు ప్రభుత్వం మమ్మల్ని వేధిస్తోంది

అమరావతి: రాజధాని పేరుతో ఇప్పటికే 50 వేల ఎకరాలు తీసుకున్న చంద్రబాబు సర్కారు.. మరో 50 వేల ఎకరాలు కావాలంటూ తమను వేధిస్తోందని, మూడు పంటలు పండే పచ్చటి భూములను ఇచ్చేదే లేదని ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, ఎర్రపాలెం, కురగల్లు గ్రామాల రైతులు స్పష్టం చేశారు. తమ ప్రమేయం లేకుండానే లే అవుట్లు, ప్లాట్లు వేస్తోందని.. రిజిస్ట్రేషన్లు సైతం చేసేస్తోందని మండిపడ్డారు. తరతరాలుగా భూమిని నమ్ముకుని బతుకుతున్న తమకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని నిప్పులు చెరిగారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తమ గోడు ఏమాత్రం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో ఏం చేయాలో దిక్కుతోచక వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తమ కష్టాన్ని వివరించామని తెలిపారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి నేతృత్వంలో ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, ఎర్రపాలెం, కురగల్లు గ్రామాలకు చెందిన రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ కష్టాలను వివరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఒప్పందం ప్రకారం డెవలప్ చేసిన ప్లాట్లు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని చెప్పారు. భూములు ఇవ్వడానికి నిరాకరించిన రైతుల పట్ల మరింత దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. రెండో విడత భూసేకరణ పేరుతో రైతులను భయపెడుతున్నారని, ఉన్న అరెకరం పొలం ఇచ్చి తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇవ్వడానికి నిరాకరించిన రైతుల పట్ల నిర్దయగా వ్యవహరిస్తుండటం దుర్మార్గమన్నారు. పెనుమాకలో మినీ రిజర్వాయర్ పేరుతో పనులు మొదలుపెట్టిన ప్రభుత్వం.. రైతుల పొలాలను అడ్డగోలుగా తవ్వేసిందని చెప్పారు. పక్కనే భూ సేకరణకు భూమివ్వని రైతుల పొలాలను 20 అడుగుల లోతు వరకు చెరువుల్లా తవ్వేసి.. వ్యవసాయానికి పనికి రాకుండా చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షంతో ఆ పొలాలన్నీ చెరువుల్లా మారిపోయాయని చెప్పారు. తామంతా (రైతులు) ఆవేదనతో అల్లాడిపోతుంటే కూటమి నాయకులు మాత్రం పొలాల్లో తవ్వేసిన మట్టి, ఇసుక అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే రాజధాని కోసం ఇళ్లు, పొలాలను ఇచ్చేసిన రైతులకు ప్రభుత్వం వాగుల్లో ప్లాట్లు కేటాయించడం అత్యంత దారుణమని మండిపడ్డారు.దరాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఒప్పందం ప్రకారం డెవలప్ చేసిన ప్లాట్లు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతోంది. భూములు ఇవ్వడానికి నిరాకరించిన రైతుల పట్ల మరింత దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. ఉన్న అరెకరం పొలం ఇచ్చి కుటుంబాలను ఎలా పోషించుకోవాలన్న రైతుల ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదు. అనుమతి లేకుండా రైతుల పొలాలను అడ్డగోలుగా తవ్వేయడం దుర్మార్గం కాదా? భూసేకరణకు భూములివ్వని రైతుల పొలాల్లో 20 అడుగుల లోతున చెరువుల్లా తవ్వేశారు. ఇటీవల కురిసిన వర్షంతో ఆ పొలాలన్నీ చెరువుల్లా మారాయి. డ్రెడ్జింగ్ చేసి ఇసుకను పక్కనే కుప్పలుగా పోశారు. రైతులు ఆవేదనతో అల్లాడిపోతుంటే కూటమి నాయకులు మాత్రం రైతుల పొలాల్లో మట్టి, ఇసుక అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారు. మంచి ప్లాట్లు నేతలు తీసుకుని, రైతులకు వాగుల్లో ప్లాట్లు కేటాయించడం చూసి ఎంతో మంది బోరున విలపిస్తున్నారు. ఇలా అధికారులకు తన గోడు చెప్పుకుంటూనే ఓ రైతు గుండె పగిలి చనిపోయాడు. ఇప్పుడు రైతుల పొలాలను తవ్వేసి, ఇంకెంత మంది రైతులను ఇలా చంపేద్దామనుకుంటున్నారు? కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్ల కోసం రైతుల జీవితాలను మట్టిపాలు చేయాలనుకోవడం చాలా తప్పు. బలవంతపు భూసేకరణ పేరుతో రైతులను వేధించడం ఇకనైనా ఆపాలి.

# తెలంగాణ మా అయ్యా జాగిరే..

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలపై మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉద్యమకారుడు గద్దర్ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన తీరును దళిత సంఘాలు తీవ్రంగా ఆలోచించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ మా అయ్యా జాగిరే అంటూ పవన్ కు కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం.. తెలంగాణ అమరవీరుల త్యాగాల గురించి గానీ, వారి కుటుంబాల సంక్షేమం గురించి గానీ పవన్ కళ్యాణ్ ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి గతంలో ప్రకటించిన నిధులపై మాట్లాడిన పవన్, ఆ నిధులేమైనా 'మీ అయ్యా జాగీరా' అంటూ ఘాటుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ లాగా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన మంత్రి, ఆయనకు అందుతున్న పొలిటికల్ స్క్రిప్ట్‌లు బీఆర్ఎస్ కార్యాలయం నుండి వస్తున్నాయో లేక బీజేపీ ఆఫీస్ నుండి వస్తున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక కీలక నేతగా పవన్ కళ్యాణ్‌కు తెలంగాణలో కేవలం ఒక గెస్ట్ (అతిథి) గా మాత్రమే ప్రోటోకాల్ గౌరవాన్ని కల్పించామని మంత్రి గుర్తు చేశారు. అలాంటప్పుడు తెలంగాణ నవనిర్మాణం పేరుతో ఇక్కడికి వచ్చి ఆయన పీకేదేంటని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లాంటి పవిత్రమైన రోజున కావాలనే ఇక్కడికి వచ్చి గెలికే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతం వారు తిరగకూడదని తాము ఎక్కడా అనడం లేదని, ఇక్కడ ఆంధ్రా వాళ్లకు ఏం పని ఉందని కూడా తాము ప్రశ్నించడం లేదని, కానీ తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రముఖ ప్రజాగాయకుడు గద్దర్ విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గట్టిగా డిమాండ్ చేశారు.

# నేను లేకుంటే నువ్వు జైల్లోనే..

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించి ఫోన్‌లో ఇలా మాట్లాడినట్లు తెలుస్తోంది" అసలు నువ్వు ఏం చేస్తున్నావు. నీకు పిచ్చి పట్టింది నేను గనుక లేకపోతే నువ్వు ఈపాటికి జైల్లో ఉండేవాడివి. నేను నిన్ను కాపాడుతుంటే నువ్వు ఇలా చేస్తున్నావు.ఈ దాడుల వల్ల ప్రపంచంలో నిన్నూ, ఇజ్రాయెల్‌ను అందరూ అసహ్యించుకుంటున్నారు" అని నెతన్యాహుని తీవ్ర పదజాలంతో మందలించినట్లు కథనాలు ప్రచురితమయ్యాయి. అనంతరం ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్‌లో.. నెతన్యాహుతో మాట్లాడి బీరూట్‌పై పెద్ద ఎత్తున జరపాలనుకున్న దాడిని విరమించుకునేలా చేశానని, ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి తగ్గిందని ప్రకటించారు. ఇందుకు నెతన్యాహుకు ధన్యవాదాలు కూడా తెలిపారు. అయితే, నెతన్యాహు కార్యాలయం మాత్రం తాము పూర్తిగా వెనక్కి తగ్గినట్లు ఒప్పుకోలేదు. "హెజ్బుల్లా గనుక మా నగరాలపై దాడులు ఆపకపోతే.. మేము బీరూట్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి తీరుతాం. ఈ విషయంలో మా వైఖరిలో ఎలాంటి మార్పు లేదు" అని నెతన్యాహు స్పష్టం చేశారు.

# నాకు ఆంధ్రాలోనే దిక్కు లేదు.. తెలంగాణలో సీఎం అవుతానా?

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన సైనికుల తరఫున తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ విభజనకు తాను వ్యతిరేకం కాదని, విభజన తీరుకు మాత్రమే వ్యతిరేకమని చెప్పారు. తాను నిజంగా చెరువు కబ్జా చేసి ఉంటే తనను ఉండనిస్తారా? అని అన్నారు. తాను కబ్జా చేశానని నిరూపిస్తే ప్రభుత్వానికి రాసిస్తా అని చెప్పారు. గద్దర్‌కు బుల్లెట్‌లు దిగినప్పుడు తన దగ్గరికి వచ్చి అండగా నిలబడమన్నారని చెప్పారు. గద్దర్ చనిపోయేదాకా ఆయనకు ఏంకావాలో అడిగేవాడినన్నారు. 'ఆపదలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రభుత్వానికి నేను డబ్బులు ఇవ్వలేదా? వరదలు వచ్చినప్పుడు రూ.కోటి ఇచ్చా. కొండగట్టు అంజన్నకు రూ.30 కోట్లు ఇచ్చా. నేను తప్పు చేస్తే నా ఆస్తులు సీజ్ చేయండి'అని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు తమ నాలుకలు కోస్తామని చెబుతున్నారు.. రండి నాలుకలు చూపిస్తామని ఎద్దేవా చేశారు. 'నా పీక కోసినా నేను భయపడను. దమ్ముంటే తెలంగాణకు పవన్ కల్యాణ్ రాకూడదంటూ అసెంబ్లీలో తీర్మానం పెట్టండి. తెలంగాణలో జనసేన ఉంటుంది. ఎన్నికల బరిలో నిలుస్తుంది. నేనే స్వయంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తా. ఇది నా దేశం. నేను ఎక్కడైనా అడుగుపెడతా. పక్క రాష్ట్రాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తీసుకుని పోవాలా?'అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తనపై విమర్శల వెనుక రేవంత్‌రెడ్డి, కేసీఆర్ ఉన్నారని తాను అనుకోవడం లేదన్నారు. పెచ్చుమీరుతున్న ప్రాంతీయవాదంపై కేంద్రం దృష్టిపెట్టాలని చెప్పారు. 2029 ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని, బీజేపీ తమతో కలిసివస్తుందో లేదో తెలియదన్నారు. 'తెలంగాణలో కొందరు అనలిస్టులు నా వ్యాఖ్యలు వక్రీకరించారు. అమిత్ షా గురించి నేను మాట్లాడితే... దానిలో ప్రాంతీయత ఎక్కడుంది? నా గురించి మాట్లాడితే నేను నోరు మెదపవద్దా'అని పవన్ కల్యాణ్ పరోక్షంగా ప్రొ. నాగేశ్వర్ వివాదం గురించి స్పందించారు.




# ఈ నెలలోనే టీజీపీఎస్సీ నోటిఫికేషన్

చరిత్ర సృష్టించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..'అని సీఎం చెప్పారు. 'రాష్ట్రంలో ప్రజలు రాచరిక ఆలోచనలు, నియంతృత్వ పోకడలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఆదరాభిమానాలు చూపడం మాకు ఎనలేని శక్తిని ఇచ్చింది. మేం పాలకులుగా కాకుండా సేవకులుగా బాధ్యత నిర్వర్తిస్తున్నాం. క్యూర్ ఏరియాలో ప్రభుత్వ భూములు, చెరువుల్లో కబ్జాలను తొలగించడం ద్వారా రూ.60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాలకు పైగా భూములను హైడ్రా స్వాదీనం చేసుకుంది. మెట్రో రైలు కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చాం. ఫేజ్--1 కింద మూసీ ప్రక్షాళన ప్రారంభించాం. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటు పనులు ప్రారంభిస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రూ.లక్ష కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే రూ.60 వేల కోట్ల రుణాలను పంపిణీ చేశాం. రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. కొత్తగా ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు 8 వేల స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశాం..'అని ముఖ్యమంత్రి తెలిపారు. 'జలయజ్ఞం ప్రాజెక్టులు, 2014--15 తర్వాత చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పునరుద్ధరణ మొదలు పెట్టాం. ప్రాణహిత -- చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించి తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మించడానికి మహారాష్ట్ర సమ్మతి కోరేందుకు ఆ రాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ కోసం గతేడాదిగా లేఖలు రాస్తున్నా. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజనీరింగ్ శాఖలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, అటవీ, విద్యా శాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వస్తుంది. నోటిఫికేషన్ల జారీ నిరంతరం జరుగుతుంది. సర్కారీ విద్యలో సంస్కరణలతో కేంద్రం విడుదల చేసిన ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ మంచి స్థానాన్ని పొందింది. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు 65 ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా పునర్ వ్యవస్థీకరించాం. స్కిల్స్ యూనివర్సిటీలో 1,190 మంది విద్యార్థులు కోర్సులు పూర్తి చేయగా, 838 మంది మైక్రోసాఫ్ట్, ఫ్లిప్‌కార్ట్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏఐజీ హాస్పిటల్స్, అపోలో హాస్పిటల్స్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందారు. ఈ ఏడాది మరో 2,769 బడుల్లో ప్రీ ప్రైమరీ విద్య ప్రవేశపెట్టబోతున్నాం. ఈ ఏడాది అన్ని ప్రభుత్వ బడులు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టడడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరిస్తున్నాం..'అని రేవంత్ వెల్లడించారు. విధి నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్యాలెంటరీ అవార్డులు ప్రదానం చేశారు. విద్యారంగంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యా యులకూ పురస్కారాలు అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొలుత గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద సీఎం నివాళులు అర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అయితే కొద్దిసేపటి తర్వాత ఎండ తీవ్రతను ప్రస్తావించిన సీఎం.. తన ప్రసంగాన్ని పూర్తిగా చదవకుండా ముగిస్తున్నట్టు ప్రకటించారు.

# ప్రజా పోరాటానికి సిద్ధం కావాలి

తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న కేటీఆర్



- తెలంగాణ ఆత్మను కాపాడుకోవాల్సిన సమయమొచ్చింది
- తెలంగాణ తల్లి కిరీటాన్ని, వడ్డాణాన్ని కాంగ్రెస్ దొంగిలించుకు పోతోంది
- దేశమంతా వదిలించుకున్న కాంగ్రెస్ దరిద్రం తెలంగాణకు వచ్చింది
- రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి నెట్టింది
- కాంగ్రెస్ పాలనలో మోసపోని వర్గం అంటూ ఏదీ లేదు
- ఆవిర్భావ దినోత్సవంలో కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: 'మన పోరాటం అధికారం కోసం కాదు.. తెలంగాణ కోసం. కష్టపడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవడం కోసం.. తెలంగాణ తల్లి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడం కోసం. తెలంగాణ ఇవాళ ముష్కరుల పాలవుతోంది. తెలంగాణ తల్లి కిరీటాన్ని, వడ్డాణాన్ని కాంగ్రెస్ దొంగిలించుకు పోతోంది. అందుకే మరోసారి ప్రజా పోరాటానికి సిద్ధం కావాలి..'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయన.. పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

**విష ప్రచారాలతో అధికారంలోకి కాంగ్రెస్**

'గత ప్రభుత్వం పైనా, కేసీఆర్ పైనా చిల్లర ప్రచారాలు చేశారు. అబద్ధాలతో కూడిన విష ప్రచారాలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 420 హామీలతో ప్రజలను మోసం చేసింది. దేశమంతా వదిలించుకున్న కాంగ్రెస్ దరిద్రం తెలంగాణకు వచ్చింది. అడ్డదారిలో అధికారంలోకి వచి?చన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి నెట్టింది.

**రైతుబంధు లేదు...ఎరువుల్లేవు**

సంతోషంగా సాగిన తెలంగాణ వ్యవసాయం ఈ రోజు సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుబంధు లేదు.. ఎరువులు ఇచ్చేవాళ్లు లేరు.. పండించిన పంట రెండు నెలలైనా కొనేవాళ్లు లేరు. ప్రభుత్వం కాళ్లు పట్టుకున్నా కనికరం లేదు. నాలుగు సార్లు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశారు. 70 లక్షల మంది రైతన్నలు బాధతో, ఆవేదనతో రేవంత్‌రెడ్డిని తిడుతున్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోంది. కేసీఆర్‌ను బద్నామ్ చేయాలనే పగతో ప్రాజెక్టులపై దాడి చేస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాలను తెలంగాణ హక్కులుగా కాపాడాల్సింది పోయి గురువు గారికి సంతర్పణ చేసే పరిస్థితి తీసుకొచ్చారు..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు.



## ఉపాధి హామీ కూలి చింతల అంజమ్మ పై అడవి పంది దాడి

### తీవ్ర గాయాలపాలైన ఉపాధి హామీకు కూలి

**మెదక్** : మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కుకుట్లపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం ఉపాధి హామీ పనులకు వెళ్లిన చింతల అంజమ్మ అను ఓ మహిళపై అడవి పంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపరిచింది. వివరాల్లోకెళ్తే కుకుట్లపల్లి గ్రామానికి చెందిన చింతల అంజమ్మ తోటి కూలీలతో కలిసి ఉపాధి హామీ పనుల నిమిత్తం అడవిలోకి వెళ్ళగా. అకస్మాత్తుగా ఎదురైనా అడవిపంది ఆమె పై దాడి చేసింది. దాడిసంఘటనలో అంజమ్మ కు రెండు కుడి కాలకు తీవ్ర గాయాలయ్యాయి. అంజమ్మ పై అడవి పంది దాడిని గమనించిన తోటి కూలీలు వెంటనే ఆమెను అక్కడి నుంచి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆమెకు వైద్య చికిత్స అందుకుంటుంది. బాధిత కుటుంబ సభ్యులు బాధ్యురాలికి ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## ఆష్ట గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### ఎందరో అమరవీరుల త్యాగఫలితం మన ఈ తెలంగాణ

### సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్



**ముధోల్ మండలం, జూన్ 02 :** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆష్ట గ్రామంలోని జెండా ఆవిష్కరణ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్,ఉప సర్పంచ్ సావిత్ర కోటయ్య పంచాయతీ కార్యదర్శి గంగాధర్,వార్డు సభ్యులు మిద్దె ప్రమీల,బొంగు సంతోష్, చిన్నన్న జ్యోతి, ఐదవ వార్డు మెంబర్ ఎడ్ల సంతోష్, మాజీ సర్పంచ్ అశోక్ ఎంపిటిసి సూర్గుల పోశెట్టి రిటర్న్ టీచర్ రామచందర్ అంగన్వాడీ టీచర్స్ దమయంతి, సంగీత గ్రామస్తులు పాల్గొన్నారు. ఉద్యమ సమయంలో ఎందరో మహానుభావులు తెలంగాణ సాధించడానికి కోసం నేల రాలిన తెలంగాణ రత్నాలు స్మరించుకుంటూ ఎన్నో ఒడుగుదడుగుల తర్వాత తెలంగాణ సాధించుకుందామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ అధ్యక్షులు ఏనుగు రామిరెడ్డి ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆష్ట గ్రామం నుండి కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని అయన తెలియజేసారు.

## తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి

- మాదారం గ్రామంలో అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ
- అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి
- సురేందర్ గౌడ్... మహేందర్ గౌడ్




**గడ్డపోతారం :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ ఓయూ జేఏసీ అధ్యక్షులు ఎస్. విజయ్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎల్. మహేందర్ గౌడ్, కౌన్సిలర్లు జై మల్లేష్ ముదిరాజ్, టి. స్వాతి గణేష్ సింగ్, ఆర్. నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ ఎల్. సరిత సురేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కే. రాజు గౌడ్, రాజు సింగ్, అంబదాస్, ఎల్లయ్య, రమణ సింగ్, వెంకటేష్ గౌడ్, ఎరుకల రవి, సుదర్శన్, గణేష్, చంద్రయ్య, రాజు, నరసింహులు, ఆంజనేయులు, అనిల్, సురేష్, హరీష్, మనీ, వికాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## తెలంగాణ ఆశయ సాధనలకు అనుగుణంగా ముందుకు సాగాలి

**ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**



**గుమ్మడిదల మున్సిపాలిటీ, జూన్ 02, :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గుమ్మడిదల మున్సిపాలిటీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిప ల్ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాలాపన నిర్వహించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశయ సాధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, కమిషనర్ దశరథ్, తహసిల్దార్ పరమేశం, సీనియర్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ బాసరలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### దేశంలోనే ఉన్నత స్థాయిలో ఆర్ జీ యూ కే టీ నిలబడుతుంది

### వీసీ ప్రొ. ఏ.గోవర్ధన్



**బాసర మండలం, :** నిర్మల్ జిల్లాలోని రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం బాసర క్యాంపస్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .అనంతరం వివిధ విభాగాధిపతులు, అసోసియేట్ డీన్లు, అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ వారికి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్ విద్యార్థులను,సిబ్బందిని ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు. అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో మరింత బంగారుమయం కావాలని ఆకాంక్షించారు.ఈ ట్రిబుల్ ఐటీలో చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో చదివి, భవిష్యత్తులో అత్యున్నత స్థానాల్లో రాణించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా,ఇక్కడి ఉద్యోగులందరి సహాయ సహకారాలతో,ఉమ్మడి కృషితో రాబోయే రోజుల్లో ఆర్జీయూకేటీ బాసర విశ్వవిద్యాలయం దేశంలోనే ఒక గొప్ప ఉన్నత స్థితికి చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో అసోసియేట్ డీన్లు డా.జి.నాగరాజు, డా. మహేశ్, శేఖర్ శీలం, డా. ఎస్ విట్టల్ తోపాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని యం.రామకృష్ణ,డాక్టర్ బి. విజయ్ కుమార్,శ్యాంబాబు, రవి కిరణ్, వసంత,నగేష్ సమర్థవంతంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యంలో ముధోల్ ఎమ్మెల్యే

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




**కుంటాల మండలం, ముధోల్ నియోజకవర్గం,జూన్ 02 :** నిర్మల్ జిల్లాలోని కుంటాల మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విట్టాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పి పి ఎస్ సి ఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి



**నల్గొండ జిల్లా,జూన్ 02 :** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని పోలేపల్లి క్రాస్ రోడ్డు లోని చిత్రియాల సహకార సంఘం సొసైటీ అధికారులు సిబ్బంది నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినజాలే నరసింహారెడ్డి,పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకుంటారు అని అన్నారు.. అదే విధంగా దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేకంగా అవతరించిందని తెలిపారు.. ఈ చారిత్రక దినం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు స్వయం పాలనకు ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇప్ప తిరుపతి రెడ్డి, బందెల తిరుపతయ్య, వెంకులు, శ్రీను, రవి,తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక



# నన్ను ఎగతాళి చేశారు.. నేషనల్ అవార్డ్‌తో సమాధానం చెప్పా

తమిళ స్టార్ హీరో ధనుష్ నటించిన తాజా చిత్రం 'కర' ప్రీ రిలీజ్ ఈవెంట్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ధనుష్‌కు ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'పొల్లాదవన్' సినిమాలో ఉపయోగించిన బైక్ నంబర్ ప్లేట్‌ను జ్ఞాపికగా అందించారు. దాంతో ధనుష్ పాత రోజులను గుర్తు చేసుకున్నారు. తన కెరీర్ మలుపు తిరిగిన క్షణాలను అభిమానులతో పంచుకున్నారు. వెట్రిమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పొల్లాదవన్' నా కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఆ సినిమాకు ముందు నన్ను చూసి చాలా మంది చాలా బక్కగా ఉన్నావని ఎగతాళి చేసేవారు. కానీ 'పొల్లాదవన్'లో నేను మొదటిసారి సిక్స్ ప్యాక్‌తో కనిపించినప్పుడు ప్రేక్షకులు చప్పట్లతో, ఈలలతో నన్ను స్వాగతించారు. నా జీవితంలో అది మర్చిపోలేని క్షణం. మన ఆలోచనలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి. భగవద్గీతలో చెప్పినట్లుగా 'యద్భావం తద్భవతి'. మనం ఏదైనా బలంగా నమ్మితే, దాన్ని సాధించగలం. నా కెరీర్ ప్రారంభ రోజులైన "2002-03 సమయంలో నాకు జాతీయ అవార్డు వస్తుందని ఎవరైనా అంటే అందరూ నవ్వుకునేవారు. కానీ నాకు నా మీద నమ్మకం ఉంది. ఏదో ఒకరోజు ఆ అవార్డు నా చేతిలో ఉంటుందని గట్టిగా నమ్మాను. చివరకు అదే జరిగిందని ధనుష్ అన్నారు. తన పట్టుదల, కృషికి ప్రతిఫలంగా 2010లో ఆడుకాలం, 2019లో అసురన్ చిత్రాలకు ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారాలు అందుకున్నారు. అంతేకాదు, నిర్మాతగా కూడా కాక ముట్టై, విసారణై వంటి చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇక 'కర' సినిమా విషయానికి వస్తే ధనుశ్, మమిత బైజు జంటగా నటించారు. ఈ సినిమాకు విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ఈశారి గణేశ్ నిర్మించిన ఈ మూవీ ఏప్రిల్ 30న రిలీజ్ కానుంది.

## అలాంటి ప్రశ్న వేయడమే తప్పు : శ్రియ

ఇంతకుముందు హీరోయిన్లను వెంటాడే భయాల్లో ఒకటి పెళ్లి, మరొకటి వయసు. పెళ్లి అయితే హీరోయిన్ అవకాశాలు పోతాయేమోనన్న భయం ఎక్కువగా ఉండేది. అదేవిధంగా వయసు మీరితే అందం కరిగిపోతుందనే భయం కూడా ఉండేది. అయితే ఇప్పుడా భయం ఎవరిలోనూ కనిపించడంలేదు. పెళ్లి అయ్యి, నాలుగు పదుల వయసు దాటిన నటీమణులు కూడా అగ్ర కథానాయికలుగా రాణిస్తున్నారు. కొందరు పెళ్లిళ్లు చేసుకుని కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉండి మళ్లీ నటించడానికి సిద్ధం అవుతున్నారు. అలాంటి వారిలో శ్రియ ఒకరు. ఈ భామ దక్షిణాదిలో అగ్ర కథానాయకిగా వెలుగొందారు. కాగా వివాహానంతరం నటనకు కొద్ది కాలం దూరంగా ఉన్న శ్రియ ఇప్పుడు మళ్లీ నటించడంపై పూర్తిగా దృష్టి సారిస్తున్నారు. ఇటీవల సూర్య హీరోగా నటించిన రెట్రో చిత్రంలో స్పెషల్ సాంగ్‌లో నటించి మెప్పించారు. ఈ భామను ఇటీవల 43 మూడేళ్ల వయసులో ఇంత అందాన్ని ఎలా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు, ఎలా అవకాశాలను అందుకుంటున్నారు అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రియ బదులిస్తూ వయసును బట్టి నటీమణులను అంచనా వేయరాదంటూ ఘాటుగా పేర్కొన్నారు. అసలు ఈ ప్రశ్న వేయడమే తప్పు అన్నారు. వయసుతో పని ఏముంది? పెళ్లి అయితే నటీమణుల పని అయిపోతుంది అన్న ఆలోచనే రాకూడదు అని అన్నారు. ఇంకా చెప్పాలంటే సినిమాల్లో సాధించడానికి వయసు ఆటంకమే కాదన్నారు. ప్రతిభ ముఖ్యమని, ప్రతి భావంతులైన కళాకారులు ఏ వయసులోనైనా సాధించగలరని అన్నారు.





# లెజెండరీ సింగర్ బయోపిక్‌లో?

ప్రస్తుతం రుక్మిణీ వసంత్‌కి మహర్దశ నడుస్తున్నది. పానిండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నది ఈ కన్నడ కస్తూరి. ప్రస్తుతం 'ఎన్టీఆర్‌నీల్' చిత్రంలో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామకు మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఇన్‌సైడ్ టాక్. వివరాల్లోకెళ్తే.. మహాగాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్ తెరకెక్కించేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సన్నాహాలు చేసుకుంటున్న విషయం విదితమే. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రను సాయిపల్లవి పోషిస్తున్నదని వార్తలు కూడా వచ్చాయి. అయితే.. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి స్థానాన్ని రుక్మిణీవసంత్ రీప్లేస్ చేసిందట. సూపర్‌స్టార్‌డమ్ ఉన్న సాయిపల్లవి కంటే, ఎలాంటి ఇమేజ్ లేని రుక్మిణీ వసంత్ అయితే.. ఆ పాత్రకు సరైన న్యాయం జరుగుతుందని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి భావించారట. అందుకే.. ఆ పాత్ర కోసం ఇటీవలే రుక్మిణీ వసంత్‌ని ఆయన కలిసినట్టు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై అధికారికంగా క్లారిటీ ఇంకా రావాల్సివుంది.

## పుట్టినరోజుకి ముందు సమంత సంచలన పోస్ట్



తెలుగులో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన సమంతని ఇప్పుడెవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. అడపాదడపా మూవీస్ చేస్తున్నప్పటికీ.. వాటి కంటే విడాకులు, ఆరోగ్య సమస్యలు, రెండో పెళ్లి తదితర అంశాలతో ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఈమె లీడ్ రోల్ చేసిన 'మా ఇంటి బంగారం' మరో రెండు వారాల్లో రిలీజ్ కానుంది. అలానే మంగళవారం ఈమె పుట్టినరోజు కూడా. ఇంతలోనే చిన్నపాటి షాకిచ్చింది. తన దగ్గర ఇప్పుడేముంది? వేటిని వదులుకున్నానని ఓ పోస్ట్ రూపంలో బయటపెట్టింది. పని మీద ప్రేమ, నడిపించే శక్తి, మనసు చెప్పే విషయం, సంకల్పం, నమ్మిన నిజం, ఓ లక్ష??యం తనతో పాటు ఉన్నాయని చెప్పుకొచ్చిన సమంత.. ఎవరో వచ్చి ఎంపిక చేస్తారని ఎదురుచూడటం, నియంత్రించే ఆలోచన, నచ్చినట్లు ఉండాలనుకునే లక్షణం, పట్టుకుని వేలాడటం, హడావుడి పడటం లాంటి అంశాలని వదిలేశానని తెలిపింది. ఇందుకు సంబంధించి నాలుగు ఫొటోలని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. చూస్తుంటే సమంత.. గత కొన్నేళ్లలో తన జీవితంలో జరిగిన సంఘటనలు, వాటి వల్ల తనలో వచ్చిన మార్పుల గురించి పరోక్షంగా ఈ పోస్టుతో చెప్పే ప్రయత్నం చేసినట్లు అనిపించింది. ఇక 'మా ఇంటి బంగారం' విషయానికొస్తే.. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన యాక్షన్ మూవీ ఇది. ఓ ఇంటికి కోడలిగా వచ్చిన హీరోయిన్(సమంత).. రౌడీలని ఎందుకు చితక్కొట్టాల్సి వచ్చిందనేది కాన్సెప్ట్.

## రజనీకాంత్‌కు విలన్‌గా..?



ఇన్ని రోజులు కెమెరా వెనకాల యాక్షన్, కట్ చెప్పిన దర్శకుడు శంకర్ ఇక తెరపై నటుడిగా కనిపించనున్నారనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. సిల్వర్ స్క్రీన్‌పై విలన్ రోల్‌లో నటించేందుకు ఆయన రెడీ అవుతున్నారట. రజనీకాంత్ హీరోగా సీబీ చక్రవర్తి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మించనున్న ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సినిమాలోని విలన్ రోల్‌లో శంకర్ నటించనున్నారనే వార్త ప్రచారంలోకి వచ్చింది. ప్రస్తుతం దర్శకుడిగా శంకర్ ఓ హిస్టారికల్ మూవీ తీయాలని స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారట. ఇందుకు సమయం పడుతుందట. ఈలోపు విలన్‌గా ఈ అవకాశం రావడంతో చేయాలనుకుంటున్నారని టాక్. ఇదిలా ఉంటే... కొంతకాలం క్రితం వచ్చిన 'సీత, ప్రేమికుడు, కాదల్ వైరస్, శివాజీ' వంటి చిత్రాల్లో శంకర్ జస్ట్ అలా కనిపించారు. ఇప్పుడు రజనీకాంత్ సినిమాలో పూర్తి స్థాయి నటుడిగా కనిపిస్తారా? త్వరలోనే క్లారిటీ రావొచ్చు.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/